# ఈ కథకు ముగింపు ఏమిటి?

ఆరిగె రామారావు

**మేం చేయదలచుకున్న క్రొత్త పద్ధతి ఏమిటా అని మీరంతా ఆశ్చర్య పోతున్నారన్న సంగతి నాకు తెలుసు....అదేమిటంటే ఇక్కడ సమావేశమైన పేరంట్స్‌లోంచి ఒకర్ని బెస్ట్ పేరంట్స్‌గా సెలక్టుచేసి వారి చేత ఈ జెండా ఎగురవేయిస్తాం! పేరంట్స్‌లోంచి చిన్నగా నవ్వులు!**

ఆరోజు ఆగస్టు పదిహేను-స్వాతంత్ర్య దినం!

దేశానికి స్వాతంత్ర్యం వచ్చాక ఎన్నో ఆగస్టు పదిహేనులూ-స్వాతంత్ర్య దినాలూ వచ్చాయి. గత దశాబ్దకాలంలో అది ఏ 'ఆగస్టు 15' అయినా కావచ్చు!

అది ఆఫీసర్ల కాలనీ!

ప్రతి నగరంలోనూ ఆఫీసర్లుంటారు. ఆఫీసర్లంటూ వున్నాక ఆఫీసర్ల కాలనీలూ వుంటాయి. మన పవిత్ర భారతదేశంలో అది ఏ నగరమైనా కావచ్చు!

అది ఎంగ్ మెన్స్ ఎసోసియేషన్!

ఆఫీసర్స్ ఎసోసియేషన్‌లాగే ఆఫీసర్ల పిల్లల ఎసోసియేషన్! అందులో అంతా పదిహేనేళ్ళ వయస్సు లోపలవాళ్ళే వున్నారు.

అది ఉదయం పది గంటలవుతూన్న సమయం!

అది ఆ కాలనీకి కూడలి స్థానంలాటిది. అక్కడ రంగురంగు కాగితాల తోరణాలు రెపరెపలాడుతూన్నాయి. మైక్ మ్రోగుతోంది. ఒక వేదికలాంటిది వెలిసింది. కుర్చీలు వచ్చాయి. దేశనాయకుల ఫొటోలు వచ్చాయి. పూలదండలు వచ్చాయి ఒక జెండా కర్ర పాతబడి వుంది. ఆవిష్కరింపబడటానికి రెడీగా దానికి జాతీయ జెండా గుడ్డ ఒకటి కట్టబడి వుంది.

ఎంగ్ మెన్స్ ఎసోసియేషన్ సభ్యులందరూ ప్రొద్దుట్నుంచీ చాలా హడావుడిగా వున్నారు. అందరిలోకి మోహన్ మరీ హడావుడిగా వున్నాడు అతను ఆ ఎసోసియేషన్ కార్యదర్శి మరి! కార్యదర్శి అన్నవాడు హడావుడిగా వుండవల్సిందే!

"ఒరేయ్ సుబ్బిగా! కూల్‌డ్రింక్స్ ఇంకా రాలేదేమిరా? ఒరేయి నాగూ, నీ వెళ్ళి రెండు 'సుగంధ శృంగార్' అగరొత్తుల పాకిట్స్ పట్రా! అగ్గిపెట్టె మాత్రం మర్చిపోవాకు!"— ఇలా మిగతా వాళ్ళకు పనులు పురమాయిస్తున్నాడు....

టైం ఎంతయిందో చూద్దానికి చేతికి వాచీ లేదు. ప్రక్కవాడ్ని అడిగాడు. 'ఓ మైగాడ్!' అనుకున్నాడు. అక్కడ చేయబడ్డ ఏర్పాట్లన్నీ మళ్ళీ ఇంకోసారి నిశితంగా పరికించి చూశాడు. ఏదో లోపం! సమ్‌థింగ్ మిస్సింగ్!....పూలకుండీలు! పూలకుండీలు లేవు. 'ఓ మైగాడ్!' అని నుదురు కొట్టుకుని మళ్ళీ హడావుడిగా వాళ్ళ ఇంటికి పరిగెత్తాడు.

అలా పరిగెత్తటం ఆరోజు అది పదిహేనో సారో, పదహారోసారో! వెంటవచ్చిన అసిస్టెంట్స్‌కు పూలకుండీలు ఇచ్చి పంపించేసి వాళ్ళ డాడీకోసం బెడ్‌రూంకేసి వెళ్ళాడు.

ఆయన ఇంకా పేపరు చదువుతూ కూర్చున్నాడు

అలవాటుగా 'ఓ మైగాడ్!' అని, నుదురు కొట్టుకొని, "వాట్ డాడీ! మీరింకా ఇలాగే వున్నారు?" నిష్ఠూరంగా అన్నాడు.

ఆయన పేపరు ప్రక్కన పడేసి నవ్వుతూ, 'మీ పిల్లల ఫంక్షన్‌కు నేనెందుకు మోహన్, నన్నొదిలేయ్!" అన్నాడు

"నోనో, మీరు రావాల్సిందే! కాలనీలో పేరంట్స్ అంతా వస్తొంటే, మీరు రాపోతే ఎలా? అందులో మేం ఈ సంవత్సరం ఈ ఫంక్షన్‌ను క్రొత్తపద్ధతిలో చేస్తున్నాం! మీరూ, మమ్మీ తప్పకుండా రావాలి!" అని పట్టుపట్టాడు.

"ఏంటో ఆ క్రొత్త పద్ధతి?" నవ్వుతూ అన్నాడాయన.

"అమ్మమ్మో, ముందే చెప్పేస్తే ఎలా? అంతా సస్పెన్స్! మీరు రావాలి, మీకుగా మీరే చూడాలి! మమ్మీ, అబ్బ నీవూ లేచి! క్విక్, క్విక్—డాడీ! మమ్మీ మీరు తొందరగా వచ్చేయండి!

ఎంత హడావుడిగా వచ్చాడో అంత హడావుడిగా వెళ్ళిపోయాడు

వాళ్ళ డాడీ పేరు రామానందం పబ్లిక్ రంగంలోని ఒకానొక ఆఫీసులో జూనియర్ ఆఫీసరు. నీతికీ, నిజాయితీకీ పెట్టింది పేరు!

* * *


మైకులోంచి వస్తోన్న సినిమాపాటలు ఒక్కసారిగా ఆగిపోయాయి.

అంతటా నిశ్శబ్దం.

ఎంగ్ మెన్స్ ఎసోసియేషన్ ప్రెసిడెంట్ మాష్టర్ వినోద్ మైక్ ముందరకొచ్చి, నిలబడ్డాడు. సమావేశానికి విచ్చేసిన పేరంట్స్ అందరికీ స్వాగతం పలికాడు. ఎసోసియేషన్ కార్యకలాపాలను గురించి కాసేపు ముచ్చటించాడు.

తర్వాత ఎసోసియేషన్ కార్యదర్శి మాష్టర్ మోహన్ ముందుకు వచ్చాడు హుందాగా.

"డియర్ పేరంట్స్! మీ అందరికీ వందనాలు! పతాకావిష్కరణకు మేం ఈసారి ఏ మినిష్టర్ గార్నో ఏ రాజకీయనాయకుడ్నో పిలవలేదు. ఈసారి మేం ఒక కొత్త పద్ధ



తిలో-నావెల్ స్టైప్‌లో - చెయ్యాలనుకున్నాం! మీమీ పిల్లలు మీకీసంగతి చెప్పేవుంటారు...." అని ఆగేడు.

"మేం చేయదల్చుకున్న కొత్త పద్ధతి ఏమిటా అని మీరంతా ఆశ్చర్యపోతున్నారన్న సంగతి నాకు తెలుసు.... అదేమిటంటే, ఇక్కడ సమావేశమైన పేరంట్స్‌లోంచి ఒకర్ని 'బెస్ట్ పేరంట్స్‌గా సెలక్టుచేసి వారిచేత ఈ జెండా ఎగురవేయిస్తాం!...."

పేరంట్స్‌లోంచి చిన్నగా నవ్వులూ, గుసగుసలూ వినిపించాయి. ఈ కుర్రవెధవలు ఎవర్ని సెలక్టు చేస్తారా అని అందరి మనస్సుల్లో ఒక విధమైన ఆసక్తి కావుజేసుకుంది.

ఇంతలో మోహన్, "....మా ఎసోసియేషన్ మెంబర్స్ అంతా ఏకగ్రీవంగా మిసెస్ అండ్ మిష్టర్ రాయ్‌లను బెస్ట్ పేరంట్స్ ఆఫ్ ది కాలనీ,గా సెలక్టుచేశాం!" అని ప్రకటించాడు.

పిల్లలు సరదాగానూ, పెద్దలు మొక్కుబడిగానూ చప్పట్లు కొట్టుతూంటే మాష్టర్ మోహన్ ఆడియన్స్‌లోకివచ్చి రాయ్ దంపతులను సగౌరవంగా వేదికదగ్గరకు ఆహ్వానించి తీసికొచ్చాడు.

వాళ్ళకు పెద్ద పూలమాలలువేసి గౌరవించాడు.

మిష్టర్‌రాయ్ జెండా ఎగురవేశాడు.... తర్వాత మామూలు కార్యక్రమాలు జరిగాయి.

* * *

భోంచేస్తోన్నప్పుడు రామానందంగారు గంభీరంగా, "మోహన్! మీ ఫ్రెండ్సంతా ఆ రాయ్‌దంపతులను బెస్ట్‌పేరంట్స్‌గా సెలక్టు చేశారుకదా! దేన్ని ప్రమాణంగా పెట్టుకొని అలా సెలక్టుచేశారు?.... ఐమీన్ వాట్ ఈజ్ ది క్రైటీరియా ఫర్ యువర్ సెలక్షన్?" అని ప్రశ్నించాడు.

తండ్రి ఈ ప్రశ్న అడుగుతాడని మోహన్ ముందే వూహించాడు. దీనికి సమాధానంకూడ అతను ముందేవూహించాడు. అందుకే తక్కున చెప్పాడు. "డాడీ! బెస్ట్‌పేరంట్స్ అంటే మావుదేశంలో తమ పిల్లల ఆలోచనలను అర్థంచేసుకొని, వాళ్ళ అభిరుచులను మన్నించి వాళ్ళ అవసరాలను తీర్చేవాళ్ళని!"

ఆయన కనుబొంచిట్లించి, "నీవు ఏదో పెద్ద పెద్దమాటలు మాట్లాడుతున్నావు! చెప్పేదేదో సూటిగాచెప్పు!" అన్నారు.

డాడీకికోపం వచ్చిందని మోహన్ గ్రహించాడు. ఎందుకో తనకు చాల సరదాగా వుంది.

వాళ్ళ రాజన్ బర్త్‌డే పార్టీకి థౌజండ్ రుపీస్ ఖర్చుపెట్టారు. మమ్మలందర్నీ డిన్నర్ పార్టీకి పిలిచారు. స్వీట్స్. ఐస్‌క్రీంలు, తందూర్ చికెన్లూ-వుష్. తిన్నవాళ్ళకు తిన్నంత! రాజన్‌కి రోజ్ కలర్ సఫారీడ్రెస్ కుట్టించారు".

"ఐ సి!" ఆయన సాలోచనగా అన్నారు.

"యస్ డాడీ! వాడు ముచ్చటపడ్డాడని ఎలక్ట్రానిక్ వాచీ ఫారన్‌ది కొన్నారు. ఇంకోసారి వాడు అడిగిన వెంటనే క్రికెట్ కిట్ కొని యిచ్చారు! వాళ్ళమ్మాయి రేణు పాటలు టేప్ చెయ్యటానికి ఫారన్ టేప్ రికార్డరు కొన్నారు. వాళ్ళింట్లో టి. వి. సెట్ కూడవుంది....పిల్లల ముచ్చట్లు తీర్చేవాళ్ళే బెస్ట్‌పేరంట్స్ డాడీ!" ఆవేశంగా అన్నాడు.

మళ్ళీ వెంటనే నిష్ఠూరంగా, "....అదే మీరు నా బర్త్‌డేకి సఫారీడ్రెస్ కావాలంటే ఆర్డినరీ టెరీకాటన్ బట్టలు కుట్టించారు. పార్టీకి మా ఫ్రెండ్స్ అందర్నీ పిలుస్తానంటే మీరు వద్దన్నారు....నా చేతికి వాచీకూడ లేదు ..."

ఇంతలో వాళ్ళమ్మ శాంతమ్మ ఏదో అనబోయింది. రామానందం భార్యను వారించారు. కొడుకుతో ఇలా అన్నారు. "అవును మోహన్! నీ ఫ్రెండ్ రాజన్ ఫాదర్ కొన్నట్లు నేను నీకు అన్నీకొని ఇవ్వలేను"—

"ఎందుకు, ఎందుకు కొనలేరు డాడీ! మీరు కూడ ఆయన రాంక్ ఆఫీసరేకదా!" ఎదురు ప్రశ్న వేశాడు.

"ఎందుకా, నేను ఆ రాయ్ చేసే తప్పుడు పనులు చేయలేను! ఈ ఖర్చులన్నీ చెయ్య నీకు తెలుసా? అతను ప్రభుత్వధనాన్ని దోచుకుతింటున్న అవినీతిపరుడైన ఆఫీసరు-లంచగొండి! అతనిమీద అవినీతిచట్టం క్రింద ఎన్నో కేసులున్నాయి తెలుసా?" ఆవేశంగా అన్నాడాయన.

మోహన్ తడుముకోకుండా తండ్రికి ఎదురు సమాధానం చెప్పాడు.

"మేమంతా వాళ్ళను బెస్ట్ పేరంట్స్‌గా సెలక్టుచేశామని మీరు జెలసీతో ఇలా అంటున్నారు డాడీ!"

శాంతమ్మ, "మోహన్! నాన్నగారితో మాటాడే పద్ధతి అదేనా?" అని కొడుకును మందలించింది

"సారీ డాడీ!....ఒకవేళ ఆయన నిజంగానే లంచాలు పట్టుతున్నా తప్పులేదంట! ఈ రోజుల్లో ఎవరు ఆనెస్ట్‌గా వున్నారు చెప్పండి డాడీ! మినిష్టర్లు దగ్గర్నుంచి అంతా ఎవరికి అందినంత వాళ్ళు దోచుకు తింటున్నారు "

తను విన్నవీ రోజూ పేపర్లల్లో చదివినవీ ఎన్నో "అవినీతి కథలూ-లంచగొండి కమామిషులూ" చెప్పుకొచ్చాడు. చివరికి "....మీ రొక్కరూ 'మడి' కట్టుకొని కూర్చొని 'నీతీ-నిజాయితీ'-అంటూ ధర్మ సూత్రాలు వల్లిస్తూంటే మనం ఎప్పటికీ ఇలగే వుంటాం!—ఇంట్లో టి.వి. వుండదు—చేతికి వాచీ వుండదు-సరైన బట్టలూ వుండవు—" ఆవేశంగా అన్నాడు.

గామానందంగారు గుడ్లప్పగించి, నోరెళ్ళబెట్టి చూస్తూండిపోయాడు....



## మూల్యం

కొత్తగా రచనలు చేస్తున్నాడు కమలనాథ్ ఓ కథ పంపిస్తూ ఎడిటర్‌కి ఇలా రాశాడు. "దయచేసి నా రచనలు త్వరగా పరిశీలించండి ఏ విషయం తెలియజేయండి ఆలస్యమైతే పోస్టల్ రేట్సు పెరిగితే మీ విరాకరణకి కూడా నేను మూల్యం చెల్లించవలసి వుంటుంది".

-జి. నాగేశ్వరరావు (జహీరాబాద్)

వీడు తన కొడుకు మోహనేనా ఇలా మాట్లాడుతూంది? వీని వయస్సెంతా, వీడి చదువెంతా? వీడి అనుభవం ఎంతా? వాట్ మేడ్ హిమ్ టు టాక్ లైక్ దిస్?....

"....కాబట్టి డాడీ! సమ్ హౌ వుయ్ మస్ట్ ఎరన్ మనీ! మనమూ అందరిలాగా డాబుగా, దర్జాగా, సరదాగా లైఫ్‌ను ఎన్జాయ్ చెయ్యాలి!" ....అని తండ్రికి హితోపదేశం చేశాడు.

రామానందంగారు కొన్నిక్షణాలు మౌనంగా వుండిపోయారు భార్యవంక బాధగా చూశారు. "చూశావా శాంతా! ఈ నాటి కలుషిత రాజకీయ వాతావరణం మూలంగా పిల్లల థింకింగ్‌లో ఎలా మార్పువస్తోందో-విలువలు ఎలా దిగజారిపోతూన్నాయో—నిర్వచనాలు ఎలా మారిపోతూన్నాయో చూస్తూన్నావా?" అన్నారు.

తండ్రి మాటలకు పకపకా నవ్వి, "కాబట్టి డాడీ, కాలాన్ని బట్టి మనమూ మారాలి!" అని మళ్ళీ తండ్రికి హితవు చెప్పాడు—పదిహేనేళ్ళు కూడా నిండని మోహన్,


కొన్ని క్షణాలు రామానందంగారు మౌనంగా వుండిపోయారు ఆ తర్వాత గంభీరంగా, "నేను మాత్రం మారను మోహన్! అలాటి నీతి తక్కువ పనులు నేను చేయలేను చేయను కూడ!"

"అందుకే వాళ్ళు బెస్ట్ పేరంట్స్!" మోహన్ తకీమది అన్నాడు.

ఆయన 'దెబ్బ' తిన్నట్లు బాధగా చూశారు. మళ్ళీ "సరే, ఎవరు బెస్ట్ పేరంట్సో కాలమే నిర్ణయిస్తుంది!" అన్నారు.

• • • •

**టూత్ పేస్ట్**




-పండరినాథ్



## తెలీదు

"ఏరాగిరీ ! మా అమ్మాయి రవితో తిరుగుతోందని అందరితో చెబుతున్నావటగా!" కోపంగా అడిగాడు కామేశ్వరరావు.

"అబ్బే నాకసలు తెలీదండి ఇప్పుడే తెలిసింది. ఇకనుంచీ చెప్తాలెండి" అన్నాడు గిరి.

—ఎన్. మురళీమోహన్‌రావు (నరసన్నపేట)

---

చదివిన కాగితాలు ప్రక్కన బెడుతూ, "ఇది గురూ కథ!" అన్నాడు మురళీ.

నేను చప్పరించేశాను.

పాపం, వాడు నీళ్ళు కారిపోయాడు.

"అదేంటి గురూ, కథ బాగాలేదా?" బిక్క మొగం వేశాడు.

"కథ బాగానే వుంది! కాని కథకు 'ముగింపు' ఏది?" బల్ల గుద్దుతూ అన్నాను.

మా వాడు కంగారు పడిపోయాడు. పేజీ ఏదైన మిస్సయిందేమోనని కాగితాలన్నీ అటూ ఇటూ త్రిప్పి చూశాడు.

చివరికి నీరసంగా "'ముగింపు' ఇదే గురూ! మొన్న మా ఆఫీసు తరపున ట్రైనింగ్ క్లాస్ వుందని చెప్పాను చూడు! అందులో మా ఆఫీసరొకాయన ఈ వుదంతం చెప్పుకొచ్చాడు. నిజంగానే ఇది జరిగిందట. వాళ్ళబ్బాయి ఆయన్ని ఇలాగే 'క్రాస్' చేశాడండి. అదే కథగా వ్రాశాను. ఆయన 'ముగింపు' ఏదీ చెప్పలేదే!" అన్నాడు.

మా వాడి అమాయకత్వానికి పైకే నవ్వేసి, "ఓరి పిచ్చి సన్యాసీ! ఆయన అదే చెప్పాడు—నేను ఇదే రాస్తాను అంటే మన ఎడిటర్ మహాశయులు వప్పుకోరోయ్! నిజ జీవితంలో జరిగే కథలకూ, సంఘటనలకూ 'ముగింపు'లు వుండవు. రచయితే 'ముగింపు' ఇవ్వాలి! అది నీతి బోధకంగా, సందేశాత్మకంగా, వుండాలి. ఒక 'మెసేజ్' వుండాలి! నీవు సజెస్టివ్‌గా అయినా ఒక 'లీడ్' ఇవ్వాలి అది ఆశాజనకంగా వుండాలి!" గర్వంగా అన్నాను.

"అయితే మరీ కథకు ఏ 'ముగింపు' ఇవ్వాలో నీవే చెప్పు!" ప్రాధేయపూర్వకంగా అన్నాడు.

నేను మంచి 'క్రిటిక్'నని మా వాడికి నా మీద పెద్ద 'గురి'.

"మరయితే ఒక సిగరెట్టు ఇచ్చుకో!"

ఇచ్చుకున్నాడు. నేను గట్టిగా సిగరెట్టు దమ్ములాగి ఇలా చెప్పాను.

నీవు ఆపేసిన కథను ఇంకో పది సంవత్సరాలు పొడిగించు. ఆ రాయ్ అవినీతి చట్టం క్రింద జైలు పాలవుతాడు. జైల్లోనే గుండె పోటు వచ్చి మరణిస్తాడు. అతని కుటుంబం బజారుపాలవుతుంది. ఆ రాజన్‌కు చదువు

వెంటబెట్టడు. జులాయి [illegible] కొట్టుతూ వుంటాడు. ఇకపోతే నీతి-నిజాయితీ వూపిరిగా పెట్టుకున్న ఈ రామానందం ప్రమోషన్‌మీద ప్రమోషన్ కొట్టేసి పెద్ద ఆఫీసరయిపోతాడు. తండ్రి వద్దికలో పెరిగిన మోహన్ యం.బి.ఏ. ఫస్ట్‌క్లాసులో పాసయి పెద్ద ఆఫీసరు హోదాలో వుంటాడు. జేబులు కొట్టే రాజన్‌గాడు ఒకరోజు ఎయిర్‌పోర్టులో మోహన్ జేబుకొట్టి పట్టుబడుతాడు. మోహన్‌కు అప్పుడు పాత కథంతా గుర్తుకు వస్తుంది. ఆ రోజు


బైద్యనాథ్ వారి సమర్పణ

బైద్యనాథ్

మాదీఫల రసాయనము



సదుపాయకరమైన 60 మి. లీ. మరియు 200 మి. లీ. ప్యాకింగులలో అన్ని మందుల దుకాణములలో లభించును.

శ్రీ బైద్యనాథ్ ఆయుర్వేద భవన్ లిమిటెడ్ ప్రపంచమునందలి అతి పెద్ద ఆయుర్వేద ఔషధ నిర్మాణ సంస్థ నేడు ప్రజాసేవలో "బైద్యనాథ్ మాదీఫల రసాయనము"ను ప్రవేశ పెట్టుచున్నారు. అజీర్ణము, అగ్నిమాంద్యముల యందు మరియు పైత్యవికారము, వాంతులయందు అత్యుత్తమముగా పనిచేసి జీర్ణశక్తిని పెంపొందించుటలో మేటి అయిన రుచికరమైన ఔషధము.

విక్రయకేంద్రము 21-7-802, హైకోర్టుఎదురుగా హైదరాబాద్-2

ఫోన్ నెం : 47068

శ్రీ బైద్యనాథ్ ఆయుర్వేద భవన్ లిమిటెడ్

బైద్యనాథ్ ప్రాచీన ఆయుర్వేద గ్రంథములననుసరించి 700 రకముల ఆయుర్వేద ఔషధములు కలకత్తా, పాట్నా, ఝాన్సీ, అలహాబాద్ మరియు నాగపూర్‌లలోని 5 కర్మాగారములలో అత్యంత అధునాతన పద్ధతిలో తయారుచేయబడుచున్నవి.

బైద్యనాథ్ ఔషధాలు 800 విక్రయశాలలు మరియు 60,000 ఏజన్సీలు మరియు ఔషధ విక్రేతలద్వారా భారతదేశమంతటా లభించుచున్నవి.

INTERMARK/MPR 18T

చూస్తే 'బెస్ట్ పేరెంట్స్' మా వాళ్ళే అని పశ్చాత్తాపపడతాడు।

....నేను చెప్పిన 'ముగింపు' విని మా వాడు వుబ్బితబ్బిబ్బయిపోయాడు. నన్ను ఆకాశాని కెత్తేశాడు. నీవు చెప్పినట్లే రాసేస్తా-కథల పోటీలో ఫస్ట్ ప్రైజ్ మన కథకే అని చంకలు కొట్టుకున్నాడు.

ఇది జరిగిన ఒక వారం తర్వాత నేను అర్జంటు పనిమీద గుంటూరు మా అత్తగారి యింటికి వెళ్ళవల్సి వచ్చింది.

మా వాళ్ళింటి ముందు రెండు పెద్ద సరి క్రొత్త భవంతులు వెలిసివున్నాయి. పోయిన సారి నేను వచ్చినప్పుడు అదంతా జొన్నచేలు వుండేవి. ఈ నాల్గు నెలలకే ఇంత మార్పా ?

మా బావమర్దిని, "ఈ మేడ లెవరివోయ్, ఇంత అర్జంటుగా ఇక్కడ పుట్టుకొచ్చాయ్ ?" అడిగాను.

"ఇవా బావా ! ఇన్‌కంటాక్స్ ఆఫీసరు ఒకయాన వున్నాడులే ! ఆయన రెండు చేతులా సంపాదించాడు. మరలా సంపాదించిందంతా ఏంచేస్తాడు ? ఆయన కిద్దరు కూతుళ్లు. ఇద్దరు కూతుళ్ళకు చెరొక బంగళా కట్టించి యిచ్చాడు. ఒక్కొక్కటీ మూడు 'లకారాలు' పై మాటే నండి !" అన్నాడు కాస్త చమత్కారం జోడిస్తూ.

నేను వెంటనే, "అంటే అంత లంచ గొండీ—దేశద్రోహి అన్నమాట ! సర్వీసులో వుండగానే అవినీతి చట్టం క్రింద అరెస్టు అయ్యాడు కదూ ! జైల్లో గుండెపోటు వచ్చి మరణించాడు కదూ !" ఆదుర్దాగా అన్నాను.

మా బావమర్ది నావంక వింతగా చూస్తూ, "ఆయన అరెష్టూ కాలేదు—జైల్లో మరణించా లేదూ ! లక్షణంగా రిటైరయ్యాడు. రిటైరన సందర్భంలో ఆయన గౌరవార్థం పెద్ద పార్టీ యిచ్చి, పూలమాలలు వేసి, ప్రశంసా పత్రాలు చదివేరు !" అన్నాడు.

నేను 'కంగు' తిన్నాను. కాని వెంటనే పుషారు తెచ్చుకొని మళ్ళీ, "ఆయనకు కొడుకున్నాడు కదూ ! వాడికి చదువు వంటబట్టక, జులాయి వెధవగా మారి బజార్లో జేబులు కొట్టుతున్నాడు కదూ !" అన్నాను.

మా బావమర్ది కంగారుగా నా వళ్ళంతా తడిమి చూస్తూ, "అమ్మా ! బావకు పైత్యం చేసినట్లుంది. కాస్త నిమ్మకాయరసం పట్రా !" అని కేకేశాడు.

"నేను బాగానే వున్నాను కాని ముందు నేనడిగింది చెప్పు ! ఆయన కొడుకు జులాయి వెధవ అయ్యాడా లేదా ?" రెట్టించి అడిగాను.

"జులాయివెధవ యితేకా లేదు గాని డ్రైక్టరు మాత్రం అయ్యాడు ! వాళ్ళ నాన్న లక్ష రూపాయలు లంచం యిచ్చి ఈ వుద్యోగం ఇప్పించాడు. ఇప్పా కొడుకు దున్నేసి పారేస్తున్నాడు ! రెండు చేతులా సంపాదిస్తూ, వెధవ దేముడు రెండు చేతులే ఇచ్చాడు ! అని తెగ విసుక్కుంటున్నాడు. అవిగో ఆ కని పిస్తోన్న పునాదులు-అతను కట్టబోయే మేడవే" అన్నాడు.


"అయితే మరి నాకు అర్జంటుగా నిమ్మకాయ రసం తెప్పించు !" అంటూ నీరసం కుర్చీలో జారగిలబడ్డాను.



మెజెస్టిక్®

ప్రెషర్ కుకర్‌లో మాత్రమే పదార్థం పొంగిపోయే అవకాశం ఇవ్వని గిన్నెలు ఉంటాయి.

వేసిన పదార్థం ఇకమీదట ఏమాత్రం పొంగదు. చుట్టు క్షుణ్ణంగా మూసి వుండే వైరు స్టాండువల్ల ఎంతో సదుపాయం కలుగజేయ బడింది. వండుకోవడానికి ఎక్కువ ఖాళీ స్థలం వుంటుంది. ఒక్కసారి క్రిందకు దింపడంగాని, పైకి లేవనెత్తిగాని చూస్తే, ఇతర ప్రెషర్ కుకర్లలో లేని ఎంతో అద్భుతం మీకు కనిపిస్తుంది. స్టెయిన్‌లెస్‌స్టీలు లేక అల్యూమినియం పాత్రలు-ఏవైనా మీరు ఎంచుకోవచ్చును.

- ఐ.ఎస్.ఐ. ప్రమాణాలకు పరిపూర్ణ విధంగా చేయబడినవి.
- శాశ్వతంగా ఉండేందుకు ఒత్తిడితో లోనుచేసి ఆకారం రూపొందించ బడింది.
- 4 నుంచి 12.5 లీటర్ల పరిమాణాలలో 7 సైజులలో లభిస్తుంది.




మెజెస్టిక్
ప్రెషర్ కుకర్
ఎంతో బాగా పనిచేస్తుంది-
చిరకాలం మన్నుతుంది.

ఏ.ం.ప్ర. పంపిణీదారులు:
మహావీర్ ఎంటర్‌ప్రైజెస్
తిలక్‌రోడ్, హైదరాబాదు, ఫోన్: 34819

ASSOCIATED 3561 MB